స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం

జనగామ, ఆగస్టు 14(నమస్తే తెలంగాణ): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం చేశారు. జిల్లా సమీకృత కార్యాలయంలో ఉదయం 8.30 గంటలకు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం ధర్మకంచ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని ఉదయం 9.30 గంటలకు జాతీయ పతాకాన్ని ఎగురవేసి 9.35కు పోలీసుల గౌరవ వందనం స్వీకరించి పరేడ్ కార్యక్రమాన్ని వీక్షిస్తారు. అనంతరం జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రసంగిస్తారు. అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాల ప్రదానం, ప్రభుత్వ శాఖలతో వివిధ అభివృద్ధి పథకాలపై ఏర్పాటు చేసిన స్టాళ్ల సందర్శన ఉంటుంది. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

బాధితురాలిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

బాధితురాలికి ఎర్రబెల్లి పరామర్శ

దేవరుప్పుల, ఆగస్టు 14: బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు బానోతు నవీన్ నాయక్ తల్లి లక్ష్మి అనారోగ్యంతో జనగామలోని ఓ ప్రైవేట్ దవఖానలో చికిత్స పొందుతుండగా బుధవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శించారు. లక్ష్మి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ వైద్యం అందించాలని వారిని కోరారు. తానున్నానంటూ ధైర్యం చెప్పారు.

జనగామలో డాగ్‌స్క్వాడ్ తనిఖీలు

జనగామ, ఆగస్టు 14(నమస్తే తెలంగాణ): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేశారు. డీసీపీ రాజామహేంద్రనాయక్, ఏసీపీ పార్థసారథి ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సమీకృత కలెక్టరేట్, వేడుకలు జరిగే ధర్మకంచ మినీ స్టేడియం ప్రాంగణం సహా రద్దీగా ఉండే బస్టాండ్ ప్రాంతాల్లో డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహించారు.

ఉప్పగల్లులో ఉచిత వైద్య శిబిరం

జఫర్‌గఢ్, ఆగస్టు 14: మండలంలోని ఉప్పుగల్లులో హనుమకొండలోని శ్రీలక్ష్మీ నరసింహ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో బాల వికాస సహకారంతో వైద్యురాలు నికత్ బేగం రోగులను పరీక్షించి మందులను అందించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ప్రసన్న, కృష్ణవేణి, సుభాష్, రాజేశ్, బాలవికాస సిబ్బంది శౌరీలా, అనిత, రజిత, స్వప్న, కల్పన, అనిత, జీపీ కార్యదర్శి పూజారి సమ్మయ్య పాల్గొన్నారు.

పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలి

పాలకుర్తి, ఆగస్టు14: సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా జరపాలని, ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని గౌడజన హక్కుల పోరాట (మోకదెబ్బ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోశాల వెంకన్నగౌడ్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల18 న పాపన్న 374వ జయంతిని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలన్నారు.

విద్యార్థులకు షూ, బెల్టుల అందజేత

పాలకుర్తి, ఆగస్టు14: మండలంలో చెన్నూరు ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు బుధవారం షూ, బెల్ట్, టైలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పూస్కరి రాము, మొలుగూరి యాకయ్యగౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీహరి, ఉపాధ్యాయులు హేమలత, షాహే సుల్తానా, మనోహర్ పాల్గొన్నారు.

మట్టి తరలిస్తున్న జేసీబీ, ట్రాక్టర్ల పట్టివేత

బచ్చన్నపేట,ఆగస్టు 14 : మండలంలోని పోచన్నపేటలో అక్రమంగా మట్టి తరలిస్తున్న జేసీబీని, రెండు ట్రాక్టర్లను బుధవారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై సతీశ్ తెలిపిన వివరాల ప్రకారం.. పోచన్నపేట శివారు అప్పన్నకుంట నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలించే ప్రయత్నం చేస్తుండగా తెలంగాణ జేసీబీ సహా రెండు ట్రాక్టర్లు, సులేమాన్ అన్‌సాలి, గుజ్జుక నవీన్, గజ్జెల శేఖర్‌ను అదుపులోకి తీసుకున్నామని వెల్లడించారు. వారిని తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేసి లక్ష రూపాయల పూచీకత్తుపై విడిచిపెట్టినట్లు ఆయన తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318996

CHANGE OF NAME
★ I, JEREEPOTHULA SATHISH (Old Name) S/o J. MALLESH H.No. 2-7-873, Alipura, Subedari, Hanamkonda Town & Dist.-506001, T.S, Have changed my name as JERIPOTHULA SATHISH (New Name) S/o JERIPOTHULA MALLESH for all purposes.
NTW-000

WANTED
jobs Apply Now!
★Urgent Wanted Helpers for Paragon Footwear Shop in Kasibugga, Warangal. Salary: 12,000/-. Contact: 9292000003.
NT-03549

CHANGE OF NAME
I, NALLA SOMAIAH S/o NALLA RAMAIAH (Old Name) Shall henceforth be known as NALLA SOMIREDDY S/o NALLA RAMAIAH (New Name) and R/o H.No. 1-8, Raghavapuram Vill, Palakurthy Mdl, Jangaon Dist. T.S. India Solemnly Declare

CHANGE OF NAME
I, NALLA NARESH S/o NALLA NAGAIAH (Old Name) Shall henceforth be known as NALLA NARESH REDDY S/o NALLA NAGIREDDY (New Name) and R/o H.No. 1-8, Raghavapuram Vill, Palakurthy Mdl, Jangaon Dist. T.S. India Solemnly Declare

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

కొడకండ్ల, నర్మెట, దేవరుప్పుల మండలాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, కస్తూర్బా హాస్టళ్లలో తనిఖీలు చేస్తున్న తహసీల్దార్లు, ఎంపీడీవోలు

వసతి గృహాల్లో అధికారుల తనిఖీలు

- హాస్టళ్లలోని సమస్యపై ఆరా
- విద్యార్థులు, నిర్వాహకులను అడిగి తెలుసుకున్న తహసీల్దార్లు, ఎంపీడీవోలు
- వంట సామగ్రి, రికార్డుల పరిశీలన
- నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని వెల్లడి

జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, కస్తూర్బా హాస్టళ్లలో బుధవారం అధికారులు తనిఖీలు నిర్వహించారు. వంట సామగ్రి, రికార్డులు, మరుగుదొడ్లను పరిశీలించారు. వసతి గృహాల్లోని సమస్యలను విద్యార్థులు, నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని తహసీల్దార్లు, ఎంపీడీవోలు వెల్లడించారు.

నర్మెట, ఆగస్టు 14: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ హాస్టల్, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, మాన్‌సింగ్‌తండాలోని కసూర్బా బాలికల పాఠశాల, బీసీ హాస్టల్‌ను ఎంపీడీవో అరవింద్, తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టళ్లలో రికార్డులను పరిశీలించి, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారో లేదా అని విద్యార్థులు, నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. తనిఖీ వివరాలను ఉన్నతాధికారులకు అందించ నున్నట్లు వారు పేర్కొన్నారు. వారి వెంట ఆర్ఐ సాయిబాబా, ఎస్వో రజిని, వార్డెన్లు శ్రీమతి, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

వసతులను మెరుగుపర్చాలి

దేవరుప్పుల: విద్యార్థులకు వసతులను మెరుగుపరచాల్సిన బాధ్యత హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లపై ఉందని తహసీల్దార్ హుస్సేన్ అన్నారు. మండలంలోని దేవరుప్పుల, చినమడూరులో ఉన్న వెనకబడిన తరగతుల వసతి గృహాలను తనిఖీ చేశారు. వసతి గృహాల్లో విద్యార్థుల సంఖ్య, వంట సామగ్రి, రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజు ఉన్నారు.

వార్డెన్స్ లేకపోవడంతో ఆగ్రహం

కొడకండ్ల: మండల కేంద్రంలోని ఎస్టీ, ఎస్సీ, బీసీ బాలుర హాస్టల్స్‌ను తహసీల్దార్ చంద్రమోహన్ తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు, మరుగుదొడ్లు, రూమ్‌లు పరిశుభ్రంగా లేకపోవడంతో వాటిని వెంటనే పరిశుభ్రం చేయాలని అన్నారు. తనిఖీ చేసే సమయంలో వార్డెన్స్ లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ ఆదేశాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రికార్డులు లేవని చెప్పిన సిబ్బంది

జఫర్‌గఢ్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఎస్సీ బాలిక లు, బాలుర వసతి గృహాలను తహసీల్దార్ శంకరయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా హాస్టళ్లలోని వార్డెన్లు గైర్హాజరయ్యారు. మెనూ, విద్యార్థులు, వార్డెన్ల హాజరు రిజిస్టర్లను అడుగగా రికార్డులు లేవని సిబ్బంది తెలిపారు. వార్డెన్ల నిర్లక్ష్యంపై అధికారులకు నివేదిక ఇవ్వనున్నట్లు తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ విష్ణువర్ధన్, హాస్టల్ సిబ్బంది ఉన్నారు.

మెనూ అమలు చేయాలి

తరిగొప్పుల : మండల కేంద్రంలో గిరిజన హాస్టల్, కస్తూర్బా బాలికల పాఠశాలను తహసీల్దార్ నాగేశ్వరాచారి తనిఖీ చేశారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెనూ అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రవీందర్, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

పాలకుర్తి రూరల్: మండల కేంద్రంలోని బీసీ హాస్టల్, చెన్నూరులోని ఎస్టీ బాలుర గురుకుల పాఠశాలను తహసీల్దార్ పార్నంది శ్రీనివాస్, గూడూరు ఎస్టీ బాలికల గురుకుల హాస్టల్‌ను ఎంపీడీవో ఆవుల రాములు తనిఖీ చేశారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వారి వెంట ఆర్ఐ రాకేశ్, హాస్టల్ వార్డెన్స్ శ్రీనివాస్, లక్ష్మీనారాయణ ఉన్నారు.

తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడి మృతి

కొడకండ్ల, ఆగస్టు 14: మండలంలోని రామవరం గ్రామంలో తాటిచెట్టు పైనుంచి పడి మృతి చెందిన ఘటన మండలంలోని జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కూనురు అయిలయ్య గౌడ్ తండ్రి నర్సయ్య గౌడ్ (45) కల్లు గీయడానికి తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో అదుపుతప్పి కింది పడిపోడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

హనుమకొండలోని పోలీస్ వెల్ఫేర్ స్టోర్‌ను ప్రారంభిస్తున్న సీపీ

పోలీస్ వెల్ఫేర్ స్టోర్‌ను సద్వినియోగం చేసుకోవాలి: సీపీ

సుబేదారి, ఆగస్టు 14 : హనుమకొండలోని వరంగల్ పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో బుధవారం సీపీ అంబర్ కిశోర్ ఝా పోలీస్ వెల్ఫేర్ కన్జ్యూమర్ స్టోర్‌ను ప్రారంభించి వస్తువులను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడారు. పోలీసు సిబ్బందికి నాణ్యమైన నిత్యావసర వస్తువులను తక్కువ ధరకు అందించేందుకు స్టోర్ ఏర్పాటు చేశామని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అదనపు డీసీపీలు సంజీవ్, సురేశ్‌కుమార్, ఏసీపీలు అనంతయ్య, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

జాతీయ జెండాల పంపిణీ

కొడకండ్ల/జఫర్‌గఢ్/పాలకుర్తి, ఆగస్టు 14: కొడకండ్ల, జఫర్‌గఢ్, పాలకుర్తి మండలాల్లో బుధవారం ఇంటింటికీ జాతీయ జెండాలను పంపిణీ చేశారు. బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం రోజు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరేయాలని అన్నారు.

ఎంసీహెచ్‌లో నీటి సమస్య పరిష్కరించాలి

ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య

ఆస్పత్రిలో సమస్యలపై సర్వే చేస్తున్న ఐద్వా ప్రతినిధులు

జనగామ, ఆగస్టు 14 (నమస్తే తెలంగాణ) : ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జనగామ జిల్లా కమిటీ బృందం చంపక్‌హిల్స్ ఎంసీహెచ్ ఆస్పత్రిలో సమస్యలపై బుధవారం సర్వే నిర్వహించింది. ప్రసూతి, పిల్లల వార్డులో పేషెంట్ల వద్దకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని మూడు రోజుల క్రితం రాత్రి 7 గంటల వరకే నీళ్లు వచ్చేవని, ఆతర్వాత నీళ్లు రాక మరుగుదొడ్లు దుర్వాసనతో దోమలు ముసిరి మహిళలు ఇబ్బందులు పడుతున్నారని సర్వే సందర్భంగా బృందానికి ఫిర్యాదు చేశారు. కోతులు చెత్త కుండీలు పడేసి వార్డులు, ఆవరణ అంతా అపరిశుభ్రంగా మారుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఫ్యాన్లు సరిగా తిరగడంలేదని, కొన్ని మాత్రమే పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. కలెక్టర్ తనిఖీ చేసిన రోజు మాత్రమే అధికారులు ఆస్పత్రిని శుభ్రంగా ఉంచారని, తర్వాత మళ్లీ ఎక్కడి చెత్త అక్కడనే ఉందన్నారు. ఈ సమస్యలను ఐద్వా బృందం ప్రతినిధులు ఆస్పత్రి సూపరింటెండెంట్‌ను కలిసి ఫిర్యాదు చేయడంతో సిబ్బందిని పిలిచి ఫ్యాన్లు బాగు చేయాలని, కోతులు రాకుండా బాత్రూం వెంటిలేటర్స్ విండోస్‌కు మెష్ జాలి కొట్టించాలని ఆదేశించారన్నారు. ఆస్పత్రిలోని బోరు చెడిపోతే బాగు చేయించామని, భూగర్భ జలాలు లేక కొద్దిసేపు మాత్రమే నడుస్తుందని తెలిపారు. పక్కనే ఉన్న కళాశాల బోరు వాడుకుంటున్నా కానీ హాస్టల్ విద్యార్థులకు, ఆస్పత్రికి సరిపోవడం లేదని చెప్పారు. వైద్య సేవల కోసం గర్భిణులు, పిల్లల వైద్యం కోసం ఇతర జిల్లాల నుంచి అధిక సంఖ్యలో ఆస్పత్రికి వస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ స్పందించి నీటి కొరతను తీర్చాలని ఐద్వా జనగామ జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య డిమాండ్ చేశారు. ఈ బృందంలో జిల్లా కమిటీ సభ్యురాలు చింతల శ్రీలత, టౌన్ కమిటీ సభ్యులు ఎండీ గౌస్య, సంపత్, విజయ, ఎండి నాజియా ఉన్నారు.

వైద్య విద్యార్థిని హత్యకు నిరసనగా వైద్యుల ధర్నా

జనగామ, ఆగస్టు 14 (నమస్తే తెలంగాణ): కోల్‌కత్తాలో పీజీ వైద్య విద్యార్థిని హత్యను నిరసిస్తూ జనగామ జిల్లా కేంద్రంలో డాక్టర్లు ధర్నా నిర్వహించారు. గాంధీ విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కల్నల్ డాక్టర్ భిక్షపతి మాట్లాడుతూ వైద్యురాలి హత్య కేసులో నిందితులు ఎంతటి వారైనా శిక్షించాలన్నారు. అదేవిధంగా వైద్యులకు రక్షణ చట్టాలు రూపొందించి అమలు చేయాలని డిమాండ్ చేశారు.

జనగామ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ చౌరస్తాలో ధర్నా చేస్తున్న వైద్యులు

పాలకుర్తిలో బోనాలతో వస్తున్న గ్రామస్తులు

గ్రామాల్లో బోనాల సందడి

కొడకండ్ల/జఫర్‌గఢ్/స్టేషన్‌ఘన్‌పూర్/పాలకుర్తి, ఆగస్టు 14: గ్రామాల్లో బుధవారం బోనాల సందడి నెలకొంది. శివసత్తుల పూనకాలు, డప్పుచప్పుళ్లు, నృత్య ప్రదర్శనలతో మహిళలు బోనాలను ఎత్తు కొని ఆలయా నికి తరలి వెళ్లారు. కొడకండ్ల మండలంలోని నర్సింగాపురం గ్రామంలో గ్రామస్తులు ముత్యాలమ్మ, దుర్గమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. స్టేషన్ ఘన్‌పూర్ మండలంలోని సముద్రాల గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి, రేణుకా ఎల్లమ్మలకు మహిళలు బోనాలను సమర్పించారు. పాలకుర్తిలో పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. జఫర్‌గఢ్ మండలంలో బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. తిడుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి పోచమ్మ తల్లికి బోనాలు సమర్పిం చారు.

బ్యాటరీలు అపహరణ

బచ్చన్నపేట, ఆగస్టు 14 : మండలంలోని బండనాగారానికి చెందిన కొప్పురపు శ్రీనివాస్‌రెడ్డి, కోల్ల నర్సిరెడ్డికి చెందిన వ్యవసాయ బావి వద్ద ట్రాక్టర్ బ్యాటరీలను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకు పోయారు. బాధిత రైతులు పోలీసులకు పిర్యాదు చేశారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

తరిగొప్పుల, ఆగస్టు14: మండల కేంద్రంలో బుధవారం హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, పద్మావతి సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు దోమలు కుట్టకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో వసంత రాణి,ఆశావర్కలు ప్రేమలత, శారద పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 14: మండలంలోని తాటికొండ గ్రామంలో అక్కనపల్లి వెంకటయ్య(70) బుధవారం మృతి చెందగా, మండల మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి నివాళులర్పించారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 వేలు ఆర్థికసాయం అందించారు. బేతి రాంచంద్రారెడ్డి, అక్కనపల్లి వెంకటయ్య, సత్తయ్య, అక్కనపల్లి యాదయ్య, అక్కనపల్లి బలరాం, యూత్ నాయ కులు కుంబోజు గౌరేశ్, దామేర శ్రీను, బొల్లం నాగరాజు, అక్కనపల్లి మహేశ్ పాల్గొన్నారు.

అందరి సహకారంతో బడుల బలోపేతం: డీఈవో

బచ్చన్నపేట ఆగస్టు 14: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు సహకారం అందించాలని జిల్లా విద్యాధికారి రాము పేర్కొన్నారు. బచ్చన్నపేట మండలం కేసిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలలో ప్రధానోపాధ్యాయుడు బీ సుధాకర్ సొంతంగా రూ. 25 వేలతో సివిల్ యూనిఫాం డీఈవో చేతులమీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ కవిత, ఉపాధ్యాయులు శైలజ, సత్యనారాయణ, భిక్షపతి, రాజేశ్వరి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రూ. 5 కోట్లతో కూరగాయల మార్కెట్

- స్టేషన్‌ఘన్‌పూర్‌లో స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 14: స్టేషన్‌ఘన్‌పూర్‌లో రూ. 5 కోట్లతో ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు బుధవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే ఫ్లై ఓవర్ కింద 627 సర్వే నంబర్‌లో 3.1 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, ఇందులో కొంత ఆక్రమణలకు గురయ్యిందన్నారు. మార్కెట్ ఏర్పాటుకు సుమారు రెండు ఎకరాల స్థలం అవసరం ఉంటుందని, వారంలోగా ఈ స్థలానికి పూర్తిగా హద్దులు నిర్ణయించి, ఫెన్సింగ్ వేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అక్రమ కట్టడాలపై నోటీసులు జారీ చేసి కూల్చివేయాలని జీపీ కార్యదర్శి సత్యనారాయణకు సూచించారు. అదేవిధంగా మండలంలోని సముద్రాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే కడియం తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలు, వంట, తరగతి గదులను పరిశీలించారు. మన దేశానికి స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చింది, గాంధీ జయంతి, వర్ధంతి ఎప్పు డని విద్యార్థులను ప్రశ్నించగా ఎవరూ సమాధానం చెప్పక పోవడంతో ఆయన అసహనం వ్యక్తం చేశాడు. అలాగే సముద్రాల గ్రామంలో మహంకాళీ అమ్మవారి దేవాలయ పునర్‌నిర్మాణానికి శంకుస్థాపన చేశా రు. ఆలయ నిర్మాణా నికి ముందుకు వచ్చిన కుందూరు సోమిరెడ్డి, నాగమణి దంపతులను కడియం అభినందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ డీ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి, మాజీ ఎంపీటీసీలు గన్ను నర్సింహులు, వెంకటస్వామి, అంబటి కిషన్ రాజు, జీడి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తున్న కడియం

సైబర్ నేరాలపై అవగాహన

నర్మెట, ఆగస్టు 14: మండలంలోని పోలీస్‌స్టేషన్‌లో సైబర్ నేరాలపై బుధవారం స్థానికులకు పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నర్మెట ఎస్సై ఎన్ నాగేశ్ మాట్లాతూ అపరిచిత వ్యక్తులకు ఓటీపీ నంబర్లు చెప్పవద్దని అన్నారు. ఫోన్లకు లింకులు పంపిస్తే వాటికి క్లిక్ చేయవద్దని, అకౌంట్ల నుంచి డబ్బులు పోతే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూ చించారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు రాజు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ

నర్మెట, ఆగస్టు 14: మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలను మండల వ్యవసాయ అధికారిణి సంతోషి బుధవారం తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి నిల్వలను పరీక్షించారు. ఎరువులను ఎమ్మార్పీకే విక్రయించాలని సూచించారు.

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన

బచ్చన్నపేట ఆగస్టు 14: మండలంలోని కొడవటూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శి స్వరూప బుధవారం పరిశీలించారు. గుడ్లలో నాణ్యత పాటించాలని, చిన్నారులకు ఆట పాటలతో విద్యా బోధన చేయాలని సూచించారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

లింగాలఘణపురం, ఆగస్టు 14: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అందరి బాధ్యతని ఎంపీడీవో జలేంధర్ అన్నారు. మండలంలోని కుందారం గ్రామాన్ని ఆయన బుధవారం సందర్శించి సంపద వనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షకాలంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, లేకుంటే ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉంటుందన్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, మేట్లు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న మాజీ జడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి

వీధి దీపాలను సరిచేయాలి

మాజీ జడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి

రఘునాథపల్లి ఆగస్టు 14: గ్రామాల్లో వెలుగని వీధి దీపాలకు మరమ్మతులు చేయాలని మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జలేంధర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు వంశీధర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కీసర దిలీప్‌రెడ్డి, దూసరి గణపతి, నీలం మోహన్, రాజశేఖర్, గవ్వల మల్లేశ్, గుర్రం బాలరాజు, దామెర నాగరాజు, కారంపూడి చంద్రయ్య, బత్తిని అశోక్, గండి శ్రీను, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

దహన సంస్కారాలకు ఆర్థిక సాయం

పాలకుర్తి, ఆగస్టు14: మండలంలో ఈరవెన్ను గ్రామంలో మేర ప్రమీల అనారోగ్యంతో బుధవారం మృతి చెందగా, దహన సంస్కారాలకు ఆత్మీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రూ. 3 వేల సాయం అందజేశారు. కార్యక్రమంలో బీరు సోమేశ్వర్, ఏదునూరి మదార్, ముక్కు కేశవరావు, మహేందర్, పురుషోత్తం, యార రాజు, మల్లేశ్, వెంకటేశ్వర్లు, జక్కుల రాజు పాల్గొన్నారు.

ఆలయానికి వెండి విగ్రహం బహూకరణ

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 14 : డివిజన్ కేంద్రంలోని మర్రిచెట్టు శివాలయానికి కాంగ్రెస్ పార్టి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చ